హైదరాబాద్
9-8-2023
సంపుటి:08
సంచిక: 339
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## మీరే నిలుస్తారు..

# మనమే గెలుస్తాం!

- పార్టీ నేతలకు కేటీఆర్ భరోసా
- ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతున్న బీఆర్ఎస్
- కేసీఆర్ కార్యాచరణను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వివరిస్తున్న మంత్రి
- జిల్లాల వారీగా సమావేశాలు



హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యాచరణ కు మరింత పదును పెట్టాలని భారత్ రాష్ట్ర సమితి భావిస్తోంది. అసెంబ్లీ ఆఖరి విడత సమావేశాలు కూడా ముగియడంతో ఏడాది చివరలో జరిగే ఎన్నికలపైనే పూర్తిగా దృష్టి కేంద్రీకరించనుంది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాల వారీగా మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సంయుక్త భేటీలు నిర్వహించాలని నిర్ణయించింది. ఇటీవలి కాలంలో ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. అయితే తాజాగా 2 రోజుల క్రితం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు భేటీ అయ్యారు. ఎన్నికల దిశగా వచ్చే 2 నెలల పాటు అనుసరించాల్సిన కార్యాచరణను వివరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ సిట్టింగులకే టికెట్ వస్తుందని, గెలవడం కూడా ఖాయమని కరీంనగర్ జిల్లా భేటీలో నేతలకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. అదే సమయంలో ఎవరికి టికెట్ ఇవ్వాలో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు స్పష్టత ఉందని చెప్పారు. ప్రతి ఓటరు ఏదో ఒక రీతిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారేనన్న విషయాన్ని గమనించి, అందుకు అనుగుణంగా వారితో ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అద్భుతమైన పథకాలు ఉన్నాయని, అయితే వాటిని వివరించాల్సిన బాధ్యత పార్టీ నేతలపైనే ఉందన్న విషయం గమనించాలన్నారు. చేసింది చెప్పుకోకపోవడమే బీఆర్ఎస్ బలహీనత అని వ్యాఖ్యానిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వచ్చే రెండు నెలల పాటు క్షేత్ర స్థాయిలోనే ఉండాలని కేటీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కేసీఆర్ రూపొందించిన ఈ కార్యాచరణ ప్రణాళికను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు

మిగతా 2లో



## ఒక్క చాన్స్ ప్లీజ్!

సెంటిమెంటుతోపాటు ఆకర్షణీయ మేనిఫెస్టోతో తెలంగాణ ప్రజలను ఆకర్షించాలని కాంగ్రెస్ నిర్ణయించింది

తెలంగాణ ఇచ్చిన పార్టీగా సోనియాతో సెంటిమెంట్ అస్త్రం

సెప్టెంబరు 17న భారీ బహిరంగ సభ.. అదే సభలో పార్టీ మేనిఫెస్టో ప్రకటన

పార్టీకి అధికారం ఇవ్వాలంటూ ప్రజలకు సోనియాతో

పిలుపు ఇప్పించాలని నిర్ణయం

గెలుపునకు సర్వశక్తులూ ఒడ్డనున్న కాంగ్రెస్.. ఈ నెల18న పార్టీ అధ్యక్షుడు ఖర్గే సభ

నెలాఖర్లో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో..

సెప్టెంబరు 7 తర్వాత ప్రియాంక సభ ఏర్పాటు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది! వరుసగా రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది! అంతేనా.. ఆ ఎన్నికల్లో గెలిచిన కొందరు ఎమ్మెల్యేలూ అధికార పార్టీలోకి దూకేశారు! ఫలితంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎదురు దెబ్బలు తప్పలేదు! ఇప్పుడు ముచ్చటగా మూడోసారి

2లో

## కేసీఆర్ కుటుంబం అనుభవిస్తున్నదంతా..

### కాంగ్రెస్ పెట్టిన భిక్షే

ఆ పార్టీని అడ్డం పెట్టుకొని రాష్ట్ర, కేంద్ర పదవులు పొందలేదా.?

కేసీఆర్‌కు రాజకీయ సమాధి కట్టడమే నా లక్ష్యం... ఇదే నా శపథం

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధ్వజం

2లో

## వచ్చే వారం.. దళిత బంధు 2.0

నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులు

దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన వేగవంతం చేయండి

అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉండాలి

మొదటి విడత యూనిట్లపై దృష్టి పెట్టండి

గ్రేటర్ ప్రజాప్రతినిధుల సమీక్షలో మంత్రి తలసాని



## మణిపూర్.. ఎందుకు వెళ్లలేదు?

ప్రధాని మౌనవ్రత భంగానికే అవిశ్వాసం

విపక్షాల స్పష్టీకరణ.. ప్రధానికి 3 ప్రశ్నలు

80 రోజుల తర్వాత 30 సెకన్లే మాట్లాడారే?

బీరేన్‌సింగ్‌ను ఎందుకు తొలగించలేదు?

రేపు సభలో మాట్లాడనున్న మోదీ, రాహుల్

చర్చను రాహుల్ ప్రారంభిస్తారన్న కాంగ్రెస్

గొగోయ్ మాట్లాడడంపై బీజేపీ విసుర్లు

లోక్‌సభలో అధికార, విపక్షాల వాగ్వాదం

న్యూఢిల్లీ: గత మూడునెలలుగా హింసాజ్వాలలతో అట్టుడుకుతున్న మణిపూర్‌పై ప్రధానమంత్రితో మాట్లాడించేందుకే తాము అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని విపక్ష సభ్యులు మంగళవారం స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మధ్యాహ్నం 12 గంటలకు చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపీ, అసోం నేత గౌరవ్ గొగోయ్..

2లో

## చివరి బంతికి సిక్స్ కొట్టాలని!

ఓడిపోతామని తెలిసీ అవిశ్వాసం

విపక్షాలపై ప్రధాని మోదీ ఫైర్



న్యూఢిల్లీ, ఆగస్టు 8: ప్రతిపక్షాలు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంపై ప్రధాని మోదీ మండిపడ్డారు. తీర్మానంపై చర్చలో పాల్గొనే విపక్ష ఎంపీల జాబితాను ప్రస్తావిస్తూ.. సంఖ్యాబలం లేదు.. ఓడిపోతామని తెలిసినా.. చివరి బంతికి సిక్స్ కొట్టాలన్న ధోరణితో వ్యవహరిస్తున్నారని ఎద్దేవాచేశారు. మంగళవారమిక్కడ బీజేపీ పార్లమెంటరీ పార్టీ భేటీలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికలకు ముందు సెమీఫైనల్



## మేధావుల మౌనమేల?

### ప్రాజెక్టులపై ప్రశ్నించరేం: చంద్రబాబు

2020 జూన్‌కే పోలవరం పూర్తికావాలి

జగన్ 2025కి కడతానంటున్నాడు

ఎంత నష్టమో ఈ ప్రాజెక్టే ఉదాహరణ

పనులు గాలికొదిలి ఇప్పుడు కేంద్రమే

కట్టాలంటూ తప్పించుకునే ప్రయత్నం

గేటుకు కోటి ఖర్చు చేయలేనోడు..

3 రాజధానులు కడతాడట..!

పురుషోత్తపట్నాన్నీ నాశనం చేశాడు

తూర్పు ప్రాజెక్టులకు 10 కోట్లు లేవట

పెద్దిరెడ్డికేమో 8 వేల కోట్ల టెండర్లు: బాబు

రాజమహేంద్రవరం: అధికారంలో ఉంటే జరిగే నష్టమేంటో చెప్పడానికి పోలవరం ప్రాజెక్టు కేస్ స్టడీలాంటిదని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై జగన్ చేతులెత్తేశాడని విమర్శించారు. '2020 జూన్‌కు పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును 2025కి ఇస్తాడట! అప్పటికి అతనుంటే కదా ఇవ్వడానికి..! రేపోమాపో పోతాడు. ఇలాంటి

2లో

## సాంపాదకీయం

# వర్షాకాలం' తర్వాతే అసలు యుద్ధం



ఆసేతు హిమాచలం వానలు, వరదలతో పాటు మణిపూర్‌లో జాతుల ఘర్షణలు, హర్యానాలో విద్వేష జ్వాలలు ప్రజ్వరిల్లుతున్న విషమ పరిస్థితులలో జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశ రాజకీయాల తీరుతెన్నులను అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. మణిపూర్‌లో హింసాకాండపై ప్రధానమంత్రి నోరు విప్పేందుకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నామని ప్రతిపక్షాలు చెప్పుకున్నప్పటికీ ముఖ్యంగా తమను తాము సంఘటితం చేసుకునేందుకే అవి ఆ తీర్మానం ప్రవేశపెట్టాయని స్పష్టంగా తెలుస్తోంది. అధికారంలో ఉన్న పార్టీని ఏ సభలోనూ సంఖ్యాబలంతో ఓడించలేమన్నది ప్రతిపక్షాలకు తెలియనిది కాదు. కాని తమ ఐక్యతను ప్రదర్శించేందుకు ఈ అవకాశాన్ని అవి ఉపయోగించదలుచుకున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ఢిల్లీలో పరిపాలనా సర్వీసులను కేంద్రం హస్తగతం చేసుకునేందుకు ఉద్దేశించిన బిల్లు చర్చకు రావడం కూడా ప్రతిపక్షాలు సంఘటితం అయ్యేందుకు వీలు కల్పించింది. ఉభయ సభల్లో ఏఏ పార్టీలు ఎటు వైపు మొగ్గుచూపుతున్నాయి, భవిష్యత్‌లో రాజకీయ సమీకరణలు ఏ విధంగా ఉండబోతున్నాయన్న విషయాన్ని ఆయా పార్టీలు అనుసరించిన వైఖరిని బట్టి అంచనా వేయవచ్చు. వర్షాకాల సమావేశాలకూ, డిసెంబర్‌లో జరిగే శీతాకాల సమావేశాలకూ మధ్య అయిదు రాష్ట్రాల ఎన్నికలు జరుగనున్న రీత్యా ప్రస్తుత సమావేశాలు ముగిసిన వెంటనే ఇరు వర్గాలు ప్రజాక్షేత్రంలోనే తమ బలాబలాలను తేల్చుకునేందుకు సిద్ధం కావల్సి ఉన్నది. పార్లమెంట్ సమావేశాల్లో ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో చేరిన ప్రతిపక్షాలన్నీ ఐక్యంగానే కనిపించడం ఒక కీలక పరిణామంగా భావించక తప్పదు. మణిపూర్ విషయంలోనూ, అవిశ్వాస తీర్మానం విషయంలోనూ అవి సమైక్యంగానే వ్యవహరించాయి. విపక్షాలు గతంలో ఏనాడూ రాజ్యసభలో 85 మందికి పైగా సభ్యుల మద్దతును కూడగట్టుకోలేకపోయాయి. అయితే ఢిల్లీ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాల సంఖ్యాబలం వందకు దాటింది. పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు విధించిన జైలు శిక్షపై ఈ సమావేశాలు జరుగుతున్న సమయంలో సుప్రీంకోర్టు స్టే విధించడం ఒక ఆసక్తికర పరిణామం. జైలు శిక్ష విధించడం, లోక్‌సభలో అనర్హత వేటు పడడం, బంగళా ఖాళీ చేయించడం రాహుల్‌కు కొంత సానుభూతి కల్పించాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ మూడు విషయాల గురించి ఆయన జనంలో చెప్పుకుని సానుభూతి పొందే ప్రయత్నం కూడా చేశారు. అనవసరంగా రాహుల్ పట్ల సానుభూతి పెంచేందుకు కారణమైందన్న విమర్శలను మోదీ బృందం స్వవర్గీయులనుంచే ఎదుర్కొంది. భారత జోడో యాత్ర, ఆయనకు సూరత్ కోర్టు శిక్ష విధించడం రెండూ రాహుల్‌కు ప్రజల్లోనూ, ప్రతిపక్ష కూటమిలోనూ కొంత ఆమోదయోగ్యత కల్పించాయనడంలో సందేహం లేదు. రాహుల్ శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించాక ఆయన్ను తన ప్రధానమంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటిస్తుందని, అది మోదీకి ఉపయోగపడుతుందని కొంతమంది భావించారు. అయితే రాహుల్ కానీ, కాంగ్రెస్ నాయకత్వం కానీ అలాంటి పొరపాటు చేసే అవకాశం లేదు. ప్రతిపక్ష కూటమిలో లుకలుకలకు ఆస్కారమిచ్చే వాటికి కాంగ్రెస్ పాల్పడదు. 2019తో పోలిస్తే ప్రతిపక్షాలు ఐక్యం కావడం, అనైక్యతా స్వరాలు అంతగా వినిపించకపోవడం నరేంద్ర మోదీ బృందానికి కొంత ఆశ్చర్యం కలిగించింది. అందుకే ఆయన ప్రతి సభలోనూ ప్రతిపక్షాల ఐక్యతపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు.

# మేధావుల మౌనమేల?

(మొదటి పేజీ తరువాయి)

వారిని మన గ్రేట్ మేధావులు కొందరు ప్రశ్నించడం లేదు. ప్రజల ప్రయోజనాల కంటే, స్వార్థ ప్రయోజనాలే వారికి ముఖ్యమయ్యాయి' అని ధ్వజమెత్తారు. 'సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి'లో భాగంగా మంగళవారం రాజమహేంద్రిలోని బీవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మేధావుల సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. అనంతరం సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. గేటుకు రూ.కోటి ఖర్చు చేయలేనోడు.. మూడు రాజధానులు కడతాడట అని జగన్‌ను ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే తూర్పు గోదావరి జిల్లాలో ప్రతి ఎకరాకూ నీరందుతుందని.. పరిశ్రమలకు నీటి సమస్య ఉండదని గుర్తుచేశారు. కానీ దానిని జగన్ నాశనం చేశాడని ధ్వజమెత్తారు. 2014-19 నడుమ టీడీపీ ప్రభుత్వం సాగునీటి రంగానికి రూ.68,293 కోట్లు ఖర్చు చేయగా.. జగన్ ఈ నాలుగేళ్లలో రూ.22,165 కోట్లే ఖర్చు చేశారని అన్నారు. పురుషోత్తపట్నం, పట్టిసీమ ఒక చరిత్ర అని అన్నారు. 'పోలవరం ప్రాజెక్టు అందుబాటులోకి రావడానికి కొంత ఆలస్యమవుతుందని పట్టిసీమ పూర్తిచేశాం.

కుడి కాలువ ద్వారా ఎత్తిపోస్తే నేరుగా కృష్ణా డెల్టాకు వెళ్తుంది. ప్రకాశం బ్యారేజీ ద్వారా అక్కడి నుంచి 120 టీఎంసీల నీరు సకాలంలో పంటలకు ఇచ్చాం. ఆ నీరు శ్రీశైలంలో పొదుపుచేశాం. దానిని రాయలసీమకు ఇచ్చి కరువు సీమను సస్యశ్యామలం చేశాం. అలాగే పోలవరం ఎడమవైపు పురుషోత్తపట్నంలో కూడా లిఫ్ట్ పెట్టి నేరుగా ఏలేరు తీసుకెళ్లి.. రిజర్వాయరును నింపి తద్వారా విశాఖపట్నం తీసుకెళ్లాలనేది లక్ష్యం. తద్వారా 2 లక్షల ఎకరాలకు నీరందుతుంది. లక్షల మంది రైతుల కుటుంబాల జీవితాలను మార్చే ప్రాజెక్టు. దీనిని అడ్డుకోవడానికి కొంతమంది రైతులను రెచ్చగొట్టారు. నేనున్నానంటూ ముఖ్యమంత్రి అయిన పెద్దమనిషి మాట నిలబెట్టుకోలేదు. విశ్వసనీయత లేదు. కరడుగట్టిన నేరస్థుడు. నోరు విప్పితే అబద్ధం.. సైకో అందరి జీవితాలు నాశనం చేశాడు. ఈ రోజున రాజమహేంద్రవరం నుంచి పురుషోత్తపట్నం వచ్చాను.. నడుంపడిపోయింది. దుమ్మంతా నా కడుపులోనే ఉంది. ఇలాంటి రోడ్డు, ఇలాంటి ముఖ్యమంత్రి మీ భవిష్యత్‌ను కాపాడతారని మీరు అనుకుంటున్నారా? మీ తప్పు కాదు గానీ.. వారి మాటలకు మోసపోయారు. ఈ రోడ్డుకు కూడా హామీ ఇస్తున్నా. బాగుచేసే బాధ్యత నాదీ. పురుషోత్తపట్నం గ్రామాన్ని టూరిస్ట్ హబ్‌గా మారుస్తా' అని తెలిపారు.

### ఆయకట్టు తగ్గిపోయింది..

గోదావరి జిల్లాల్లోని ప్రాజెక్టుల కనీస నిర్వహణ చేయలేక జగన్ మూలన పడేశారని.. దీంతో ఆయకట్టు తగ్గిపోయిందని చంద్రబాబు చెప్పారు. పురుషోత్తపట్నంతో పాటు ఏలేరు డెల్టా ఆధునికీకరణ, గోదావరి డెల్టా ఆధునికీకరణ, తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల, ముసురుమిల్లి రిజర్వాయరు, వెంకటనగర్ లిఫ్ట్, భూపతిపాలెం రిజర్వాయరు, చాగల్నాడు పథకాలకు తన హయాంలో ఎంత ఖర్చుచేసింది.. జగన్ ఇచ్చిన అరకొర నిధుల గురించి ప్రస్తావించారు. తూర్పు గోదావరి జిల్లాలో చిన్నచిన్న ప్రాజెక్టుల నిర్వహణకు కేవలం రూ.10 కోట్లు ఇవ్వడానికి డబ్బు లేదని జగన్ ప్రభుత్వం అంటోందని.. కానీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మాత్రం 8 వేల కోట్ల టెండర్లు కట్టబెట్టారని చెప్పారు.

### నాపై దాడులు..

వీళ్ల తప్పులను ప్రశ్నిస్తున్నామని తనపై దాడులు చేశారని టీడీపీ అధినేత ఆగ్రహం వ్యక్తంచేశారు. 172 మంది టీడీపీ నేతలపై కేసులు పెట్టారన్నారు. 'అవినీతిని ప్రశ్నిస్తే అరాచకాలు చేస్తారా? మీరు ఎంతకు తెగిస్తే అంతకు రెట్టించి, పోరాడతాం. సైకో జగన్ పోలీసులను కూడా నేరాల్లో భాగస్వామ్యం చేస్తున్నాడు. నా మీద కూడా పీడీ యాక్ట్ పెట్టేసి రాష్ట్ర బహిష్కరణ చేస్తాడేమో! పోలీసుల ద్వారా సమాజాన్ని అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారు. ప్రజలు తిరుగుబాటు చేయాలి. నాకు పదవి ముఖ్యం కాదు. 14 ఏళ్లు సీఎంగా పనిచేశాను. మళ్లీ వస్తే సీఎం వస్తుంది. కానీ వైసీపీ దుర్మార్గాలు నా మనసును దహించి వేస్తున్నాయి. వీటి నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం' అని ప్రతిజ్ఞ చేశారు.

# మణిపూర్.. ఎందుకు వెళ్లలేదు?

(మొదటి పేజీ తరువాయి)

మణిపూర్ హింస, చైనా చొరబాట్ల వంటి అంశాలపై ప్రధాని మోదీ మౌనవ్రతం పాటిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటించాలని.. తన నేతృత్వంలో అఖిలపక్ష బృందాన్ని అక్కడికి తీసుకెళ్లాలని.. ఆ రాష్ట్రంలోని వివిధ సంస్థలతో చర్చలు జరిపి, అక్కడ శాంతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2002లో గుజరాత్‌లో గోధ్రా అనంతర అల్లర్ల వేళ నాటి ప్రధాని వాజ్‌పేయి గుజరాత్‌ను సందర్శించారని గొగోయ్ గుర్తుచేశారు. మణిపూర్‌పై ప్రధానిని ఉద్దేశించి ఆయన 3 ప్రశ్నలు సంధించారు. "దేశ నేతగా ప్రధాని మోదీ సభకు వచ్చి మణిపూర్‌పై మాట్లాడాలన్నదే మా డిమాండ్. కానీ, ఆయన మౌనవ్రతం పాటిస్తున్నారు. అందుకే అవిశ్వాస తీర్మానం ద్వారా ఆయన మౌనవ్రతానికి భంగం కలిగించాలని మేం అనుకున్నాం. విపక్ష నేత రాహుల్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్‌కు వెళ్లినప్పుడు.. ప్రధాని మాత్రం ఎందుకు వెళ్లలేదు? మణిపూర్‌పై కేవలం 30 సెకన్లు మాట్లాడ్డానికి ఆయనకు 80 రోజులు ఎందుకు పట్టింది? మణిపూర్ సీఎం బీరేన్‌సింగ్‌ను ఎందుకు తొలగించలేదు?" అని నిలదీశారు. దేశాన్ని పట్టి కుదిపేసిన పలు సంక్షోభ సమయాల్లో మోదీ మౌనాన్నే ఆశ్రయించారని గొగోయ్ మండిపడ్డారు. "కొవిడ్ రెండో వేవ్‌లో ప్రజలు అల్లాడిపోతున్న వేళ ప్రధాని మోదీ బెంగాల్‌లో ఓట్లు అడగడంలో మునిగిపోయారు. మణిపూర్‌లో మహిళలపై దాడులు జరుగుతున్నప్పుడు ఆయన కర్ణాటకలో ఓట్లు అడుగుతున్నారు. రెజ్లర్లు వీధుల్లో నిరసన చేస్తున్నప్పుడు మౌనంగా ఉన్నారు. సాగు చట్టాలను నిరసిస్తూ జరిగిన ఉద్యమంలో 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయినప్పుడూ మోదీ మౌనంగానే ఉన్నారు. విదేశీయాత్రలకు మోదీ తనతోపాటు తీసుకెళ్లిన వ్యాపారవేత్త లబ్ధిపొందారంటూ రాహుల్ ఆరోపించినప్పుడు ప్రధాని మౌనంగా ఉన్నారు. చైనా చొరబాట్లపై ప్రశ్నించినప్పుడు ప్రధాని మౌనంగా ఉన్నారు. పుల్వామాలో సైనికులకు రక్షణ కావాలని తాను చేసిన విజ్ఞప్తిని తిరస్కరించారని జమ్ముకశ్మీర్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పినప్పుడు ప్రధాని మౌనంగా ఉన్నారు." అని ధ్వజమెత్తారు.

మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పేందుకు ప్రధాని చర్యలు చేపడతారని తాము ఆశిస్తుంటే.. ఆయన విపక్ష కూటమి 'ఇండియా'ను విమర్శించడంలో బిజీగా ఉన్నారని గొగోయ్ దుయ్యబట్టారు. "ఇలా దేశం పేరును అపఖ్యాతిపాలు చేసే పనికి పూనుకోవడం దురదృష్టకరం. మీరు (ప్రధాని) పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ముజాహిదీన్, ఈస్టిండియా కంపెనీ గురించి మాట్లాడుతుంటే.. మేం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) గురించి మాట్లాడుతున్నాం" అని గొగోయ్ వ్యాఖ్యానించారు. "మీరెంతగా విద్వేషాన్ని వ్యాపింపజేసినా.. ఆ విద్వేషపు బజారులో మేం ప్రేమ దుకాణాన్ని తెరవడానికి నిశ్చయించుకున్నాం" అని తేల్చిచెప్పారు. 'వన్ ఇండియా (ఒకే భారతదేశం) అంటూ మాట్లాడే ప్రభుత్వం రెండు మణిపూర్‌లను.. ఒకటి కొండల్లో నివసించేవారి మణిపూర్, మరొకటి లోయప్రాంతంలో నివసించేవారి మణిపూర్.. సృష్టించడం ఆందోళనకరమని గొగోయ్ ఆవేదన వెలిబుచ్చారు. మణిపూర్ మహిళలు న్యాయం కోరుతున్నారని, ఆ రాష్ట్రం భారత్‌లో భాగమన్న విషయం మర్చిపోరాదని ఆయన పేర్కొన్నారు. తమ కొడుకులు, కూతుళ్లు, అల్లుళ్ల ప్రయోజనాల కోసమే విపక్ష నేతలు అవిశ్వాసం ప్రవేశపెట్టారని బీజేపీ నేత నిషికాంత్ దుబే అన్నారు. ప్రధాని మోదీ ప్రపంచ నేతగా ఎదిగారని.. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారే క్రమంలో పురోగమిస్తోందని..

# కేసీఆర్ కుటుంబం అనుభవిస్తున్నదంతా..

న్యూఢిల్లీ: సీఎం కేసీఆర్ కుటుంబం ఇప్పుడు అనుభవిస్తున్నదంతా కాంగ్రెస్ పార్టీ భిక్షనే.. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ చేరదీయకుంటే కేసీఆర్ సహా ఆయన కుటుంబం మొత్తం ఇప్పుడు బిచ్చమెత్తుకుంటూ ఉండేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. అధికారం కోసం పొత్తులు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రి పదవులు పొందలేదా..? 1996లో టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణకు వ్యతిరేకంగా 610 జీవో పై, జోనల్ విధానం రద్దు చేయాలని మాట్లాడిన విషయం కేసీఆర్ మరిచిపోయారా..? అని ప్రశ్నించారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహంపై చర్చించేందుకు అమరవీరుల స్తూపం వద్ద చర్చుకు తాను సిద్ధమని తాను వస్తారో, కేటీఆర్‌ను పంపుతారో హరీశ్‌ను పంపుతారో తేల్చుకోవాలని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఢిల్లీలోని తన నివాసంలో మంగళవారం రేవంత్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి రేవంత్‌కు సంబంధంలేదంటూ ఎలా అంటారని, తానెప్పుడూ తెలంగాణకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. చంద్రబాబుతో ఉన్నా తెలంగాణ కోసం నిఖార్సుగా నిలబడ్డానని రేవంత్ తెలిపారు. తను తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన మాటలు ఉంటే బయటపెట్టాలని సీఎం కేసీఆర్, కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.కేసీఆర్‌ను నమ్మి వచ్చిన విజయశాంతి, ఆలె నరేంద్ర సహా అనేక మందిని మోసం చేసిన సంగతి మరిచిపోయావా? అని ప్రశ్నించారు. తెలంగాణ ద్రోహులతో అంటకాగిన కేసీఆర్ లాంటి వ్యక్తి మరొకరు పుట్టరన్నారు. కేసీఆర్ రాజీనామా చేసిన ప్రతీసారి ఎలక్షన్.. కలెక్షన్.. సెలెక్షన్ అనే విధానంతోనే ముందుకు వెళ్తారని విమర్శించారు. లిక్కర్ పార్టీ, నిక్కర్ పార్టీ ఒక్కటై చేస్తున్న యుద్ధాన్ని కాంగ్రెస్ ధీటుగా ఎదుర్కొంటుందని బీఆర్ఎస్, బీజేపీలనుద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ రెండు పార్టీలతో యుద్ధం వ్యూహాత్మకంగా చేయాలని గద్దర్ తన చివరి రోజుల్లో తనకు సూచించారని రేవంత్ తెలిపారు.

### బట్టలతో తిరిగి వెళ్లేవారా?

గద్దర్ మరణాన్ని రాజకీయం చేయొద్దనే తాము విజ్ఞత ప్రదర్శించామనీ అందుకే కేసీఆర్‌కు బట్టలు, కేటీఆర్‌కు డ్రాయర్ మిగిలాయని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సమాజం కోసం అహర్నిశలు పరితపించిన గద్దర్ మరణ వార్త తెలిసినా అసెంబ్లీలో సీఎం కేసీఆర్ నివాళులు అర్పించలేదన్నారు.

గద్దర్ అంత్యక్రియలను సైతం ప్రభుత్వ లాంఛనాలతో ఇష్టంతో చేయలేదనీ.. ప్రజలకు భయపడి చేశారన్నారు. బీఆర్ఎస్ పా ర్టీకి పిండం పెట్టడం... కేసీఆర్‌కు రాజకీయ సమాధి కట్టడమే తన లక్ష్యమని... ఇదే తన శపథమని రేవంత్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్‌కు ఫామ్‌హౌజ్‌తో, డ్రగ్స్‌తో, ఓ హీరోయిన్‌తో సంబంధం లేకుంటే తను మాట్లాడకుండా ఉండాలని కోరుతూ ఎందుకు హైకోర్టుకు ఎందుకు వెళ్లారో చెప్పాలని రేవంత్ నిలదీశారు.

# మీరే నిలుస్తారు.. మనమే గెలుస్తాం!

(మొదటి పేజీ తరువాయి)

వివరించేందుకు కరీంనగర్ తరహాలో జిల్లాల వారీ సమావేశాలు కొనసాగించే యోచనలో కేటీఆర్ ఉన్నట్లు సమాచారం.

### అసమ్మతి గురించి ఆందోళన వద్దు

నియోజకవర్గాల వారీగా నెలకొన్న రాజకీయ స్థితిగతులు, సొంత పార్టీలో అసమ్మతి నేతలు, కింది స్థాయి నేతల నడుమ విభేదాలు తదితరాలపైనా ఈ భేటీల్లో పోస్ట్‌మార్టం చేస్తారు. ఎన్నికల నాటికి అసమ్మతి సద్దుమణుగుతుందని, అదే సమయంలో ఎమ్మెల్యేలు కూడా బెట్టు చేయకుండా మెట్టు దిగి అందరినీ కలుపుకొనిపోవాలని సూచించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రామగుండం నియోజకవర్గం అసమ్మతి నేతలతో ప్రత్యేకంగా భేటీ అయిన కేటీఆర్.. అదే తరహాలో సమస్య తీవ్రత ఉన్న ఇతర నియోజకవర్గాలపైనా దృష్టి సారిస్తున్నారు. సంబంధిత జిల్లా మంత్రుల ద్వారా అసమ్మతి నేతలను పిలిపించి వారి మనోగతాన్ని, ఇబ్బందులను తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే నాటికి పార్టీలో అంతర్గత అసమ్మతికి చెక్ పెట్టడం ద్వారా బీఆర్ఎస్ యంత్రాంగాన్ని ఏకతాటిపైకి తేవడం లక్ష్యంగా కేటీఆర్ కార్యాచరణను అమలు చేస్తున్నారు.

# ఒక్క చాన్స్ ప్లీజ్!

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నిక ఎదుర్కొంటోంది! ఇప్పుడు గెలుపు జీవన్మరణ సమస్య! పరిస్థితి పూర్తి సానుకూలంగా మారిన ఇప్పుడూ గెలవకపోతే ఇక అంతే సంగతులు! అందుకే, అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపునకు సర్వశక్తులూ ఒడ్డాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. సెంటిమెంటుతోపాటు ఆకర్షణీయ మేనిఫెస్టోతో తెలంగాణ ప్రజలను ఆకర్షించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇందులో భాగంగా, తెలంగాణ ఇచ్చిన పార్టీగా సెంటిమెంట్‌ను మరోసారి తెరపైకి తీసుకు రావడమే కాకుండా ఏకంగా అధినేత్రినే రంగంలోకి దింపాలని భావిస్తోంది. సెప్టెంబరు 17న రాష్ట్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి.. దానికి ముఖ్య అతిథిగా సోనియా గాంధీని ఆహ్వానిస్తోంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ ఆమెతో తెలంగాణ ప్రజలకు పిలుపు ఇప్పించనుంది. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోనూ ఆ సభలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. దానిని ఆకర్షణీయంగా రూపుదిద్దనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిజానికి, ఏపీలో అధికారం పోతుందని తెలిసినా.. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ప్రయోజనం దక్కలేదు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజలు తమకే పట్టంగడతారని భావించి తప్పులో కాలేసింది. తెలంగాణలో జరిగిన తొలి ఎన్నికలో ఘోర పరాభవమే మిగిలింది. కొంతమంది ఎమ్మెల్యేలు గెలిచినా వారిలో కొందరు అధికార పార్టీ పంచన చేరారు. పార్టీ కొంత బలహీనపడింది. ఇక ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించినా ఫలితం రాలేదు. కేవలం 19 సీట్లలో మాత్రమే విజయం సాధించింది. ఓవైపు ఎమ్మెల్యేలు, నాయకుల వలసలు, మరోవైపు స్థానిక ఎన్నికల్లోనూ ఓటమితో పార్టీ మరింత బలహీనపడింది. ఈ సమయంలోనే, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి దూకుడుగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మళ్లీ పుంజుకుంది. ఆ పార్టీ నేతల్లోనూ గెలుపు ఆశలు చిగురించాయి. ఇటీవలి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ఆ ప్రభావం రాష్ట్రంపైనా పడింది. అదే సమయంలో పొంగులేటి, జూపల్లి వంటి నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. మరికొంతమంది నేతలు కూడా ఆ పార్టీ దిశగా అడుగులు వేస్తున్నారు. వెరసి, తెలంగాణలోనూ ఈసారి అధికారంలోకి రావచ్చన్న విశ్వాసం కాంగ్రెసలో బలపడింది. ఈ నేపథ్యంలోనే, గతానికి భిన్నంగా కాంగ్రెస్ నాయకులు కూడా అంతర్గత కుమ్ములాటలకు దూరంగా ఉంటూ ఏకతాటిపై నడుస్తున్నారు. ఇటీవల అమెరికాలో రేవంత్ రెడ్డి చేశారని చెబుతున్న వ్యాఖ్యలను వివాదాస్పదం చేసినా.. పార్టీ నేతలంతా ఒక్కుమ్మడిగా వాటిని తిప్పికొట్టడాన్ని, 24 గంటల విద్యుత్తు విషయంలో అధికార పార్టీనే ఆత్మ రక్షణలోకి నెట్టడాన్ని ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు.

# రూ. 10 తగ్గిన టమోటా ధర..

పెరంబూర్(చెన్నై): స్థానిక కోయంబేడు మార్కెట్లో మంగళవారం టమోటా కిలో రూ.10కి తగ్గి రూ.90కి విక్రయమైంది. వర్షాల కారణంగా పొరుగు జిల్లాలు, రాష్ట్రాల నుంచి దిగుమతులు తగ్గడంతో ఎన్నడూ లేని విధంగా కిలో టమోటా రూ.200 ధర పలికింది. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మార్కెట్‌కు టమోటా దిగుమతులు పెరిగి ఈనెల 2వ తేది నుంచి ధరలు తగ్గి, సోమవారం రూ.100 పలికిన కిలో మంగళవారం రూ.90కి తగ్గింది. ఇక, దిండుగల్ జిల్లా ఓట్టాన్‌సత్రం మార్కెట్లో కిలో టమోటా రూ.40కి విక్రయమవుతోంది.



# తరచుగా డ్రైనేజీ పొంగి పోవడంతో జలమండలి అధికారులతో కలిసి పరిశీలించిన స్థానిక కార్పొరేటర్. బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డీ.



సరూర్ నగర్ ,సమ సమాజం:

గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో నేతాజీ నగర్ కాలనీ నందు డ్రైనేజ్ బ్లాక్ అవడంతో తరచుగా డ్రైనేజీ పొంగి పోవడంతో జలమండలి అధికారులతో కలిసి డ్రైనేజి పైప్ లైన్ ను జెట్టింగ్ మిషన్ ద్వారా సిల్ట్ శుభ్రం చేస్తున్న పనులను పరిశీలించిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి . ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల సైరైనా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తరచూ డ్రైనేజీ నిండిపోయి కాలనీ వాసులు వాహనదారులకు చాలా ఇబ్బంది పడుతున్నారని ష్టమైన ప్రణాళికతో ఇలాంటి ఇబ్బందులు సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమందలి అధికారులు యాదయ్య గారు, నరేష్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.

సరూర్ నగర్ ,సమ సమాజం:

గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు నేడు మార్నింగ్ వాక్లో భాగంగా డివిజన్ లోని త్యాగరాజ నగర్ కాలనీ లో పర్యటించి కాలనీ లోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీ లో నూతన విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్స్ కొరత ఉందని అదేవిధంగా కాలనీ లో మౌలిక వసతుల కొరత ఉందని తెలపడంతో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ గారు అధికారులతో సంప్రదించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి జవాన్ యాదగిరి గారు, ఎస్.ఎఫ్.ఐ యాకయ్య గారు, కాలనీ వాసులు మురళి గారు, శేఖర్ రెడ్డి గారు, సతీష్ రెడ్డి గారు, ఫణి గారు మరియు బీజేపీ నాయకులు ఆనంద్ కుమార్ గారు, జయ ప్రకాష్ గారు, శ్రీధర్ రెడ్డి గారు,టీంకు గారు, గిరీష్ గౌడ్ గారు తదితరులు పాల్గొన్నారు...

## యువతను మోసం చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి: కేతావత్ రమేశ్ నాయక్.



దేవరకొండ సమ సమాజం:

పీఏ పల్లి మండలం నర్లెంగ తండా ఇంటింటా ప్రచార భాగంలో యువజన కాంగ్రెస్ పార్టీ పీఏ పల్లి మండల అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో యువతకు మోసపూరిత హామిలిచ్చి యువతను మోసం చేస్తున్న బీజేపీ. బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ యువజన పీఏ పల్లి మండల అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్ గారు అన్నారు. మంగళవారం పీఏ పల్లి మండలం నర్లేంగ తండా గ్రామంలో యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో . యోగి, సక్కు నాయక్, రతన్ సింగ్, కృష్ణ బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ గిరిజన దినోత్సవ సందర్భంగా


సమ సమాజం: దేవరకొండ

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దేవరకొండ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు తాండ తండాలో నిద్ర కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు నియోజకవర్గానికి సంబంధించిన 7మండలాల మండల పార్టీ అధ్యక్షులు కార్యనిర్వాక అధ్యక్షులతో పాటు ఎంపీపీలు, జడ్పిటిసిలు, చైర్మన్లు,తో పాటు ముఖ్య నాయకులు తండాల్లో బస చేస్తూ వారి సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో కార్యక్రమాన్ని నిర్వహించా తండాల్లో రేపు రాత్రి బస చేస్తున్న ఫోటోలతో పాటు తండాల్లో సమస్యలు తెలుసుకుంటున్న ఫోటోలు 9059704715 ఈ నంబర్ కి పంపగలరని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.

# కులవృత్తులకు సర్కారు సాయం..

**ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎవరు చేయలేదు ఇంతటి సాయం.**

**కలెక్టర్ శ్రీ జి.రవి నాయక్ గారి తో కలిసి 300 మంది బీసీ కుల వృత్తులకు రూ.లక్ష చెక్కుల పంపిణీ.**



జడ్చర్ల ,సమ సమాజం

కులవృత్తులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎవరు చేయని సాయం మొట్టమొదటిసారిగా సీఎం కేసీఆర్ గారి ఆధ్వర్యంలో రూ. లక్ష ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు అన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులవృత్తుల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 300 మంది లబ్ధిదారులకు కలెక్టర్ శ్రీ జి.రవి నాయక్ గారితో కలిసి రూ.లక్ష ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీ కులవృత్తులను పట్టించుకోలేదన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా లబ్ధిదారుని పేరుపై లక్ష రూపాయలు అందచేస్తున్నామని, బీసీ కులవృత్తిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పంపిణీ నిరంతర ప్రక్రియాని, ప్రతినెలా 300 మందికి సాయమందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే క్రిస్టియన్, మైనార్టీ వర్గాలకు కూడా ఆర్థిక సాయం పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి కెసిఆర్ గారు ఆలోచిస్తున్నారని, అందులో భాగంగానే రాష్ట్ర సంపదను పెంచి పేదలకు పంచుతున్నారని చెప్పారు. రైతులకు రుణమాఫీ కూడా చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందినవారు గ్రామాల్లో చర్చ జరపాలని, పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

## నాగోల్ డివిజన్ పరిధి పలు కాలనీల్లో 7 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి.

ఎల్బీనగర్ గ్రేట్ ,సమ సమాజం



నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల యందు దాదాపు 7 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో మన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు పాల్గొన్నారు.దానిలో భాగంగా శ్రీనివాస ఎన్క్లేవ్ నందు సి.సి.రోడ్డు పనుల శంకుస్థాపన,అరుణోదయ కాలనీ నందు రోడ్డు వెడల్పు పనులు,హరిజన బస్తి కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు శంకుస్థాపన,గ్రీన్ ఫీల్డ్ కాలనీ నందు సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన, ఆనంతుల జంగారెడ్డి కాలనీ నందు సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన,నర్సింహాస్వామి కాలనీ నందు సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన, నరసింహస్వామి కాలనీ మరియు హరిపూరి కాలనీ నందు సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన, సాయిరాం హిల్స్ కాలనీ నందు సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన,బ్లైండ్స్ కాలనీ నందు దివ్యాంగుల కళాభవన్ కమ్యూనిటీ హాల్ ఆధునికరణ మరియు వాచ్ మెన్ రూమ్ మరియు మూత్రశాలల నిర్మాణం,సర్వే నెంబర్ 58 నందు సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన,గోపాల కృష్ణపురం కాలనీ నందు సీ సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన, బాంబే కాలనీ నందు ఆర్.సీ.సీ.బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన,వాంబే కాలనీ యాదవ సంఘం గ్రేవీ యార్డు నందు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన, ఇంద్రప్రస్తా కాలనీ నందు వి.డి.సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన, బాలాజీ నగర్ నందు సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దాడమే తన లక్ష్యం అని తెలిపారు.దాదాపు ప్రధాన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్,మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, ప్రమీల,రమేష్,జగదీష్ యాదవ్,తూర్పాటి కృష్ణ మరియు డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు,మాజీ డివిజన్ అధ్యక్షులు, ఉద్యమకారులు,పలు విభాగాల కమిటీ సభ్యులు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## గట్టునెమలిపూర్ రైతుల సమస్యలు పరిష్కరించాలి: రామావత్ రమేష్ నాయక్



సమ సమాజం దేవరకొండ ప్రతినిధి:

బహుజన్ సమాజ్ పార్టీ పెద్దఅడిశర్లపల్లి మండల అధ్యక్షులు ధర్మాపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద అడిశర్లపల్లి మండలంలోని గట్టునెమలిపూర్ గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొంతమంది రైతులు వారి సమస్యను బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది వారి సమస్యను విని అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి రైతుల భూమిని స్థానికంగా ఉన్నటువంటి వెంకటేశ్వర్లు తనకున్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని రైతుల భూమిని తన పేరున మరియు కుటుంబీకుల పేరుపై మార్చడం జరిగిందని ఇక్కడ ఉన్నటువంటి రైతులు ఎంతో ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది ఇప్పటికీ ఆ భూమిలో వారే సాగు చేసుకుంటూన్నారని గ్రామస్తులు మరియు వీఆర్ఏ తల్లి గారు రైతులె సాగు చేసుకుంటున్నారు అని అనడం గమనార్ధం వీఆర్ఎ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇంతమంది రైతుల భూములను తన కుటుంబికుల పేరు మీద ఎక్కించుకున్నప్పుడు ఎమ్మార్వో పై అధికారులు కంటికి కనబడలేదా లేక వారు కూడా దీంట్లో భాగ్య స్వాములు అయ్యారా అనే విషయాన్ని తేల్చాల్సిన అవసరం ఎంతో ఉందని ఆర్డీవో గారిని కలెక్టర్ గారిని కోరుతున్నాము తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేరని ధరణి అనే పోటల్ని తీసుకువచ్చి రైతుల్ని పొలాల్లో ఉండనివ్వకుండా ఎమ్మార్వో ఆఫీసులో చుట్టూ తిరిగేటట్టు చేసిన కేసీఆర్ తప్పిదం వల్ల ఎంతమంది రైతులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి సమస్యలు పునరావతం కాకుండా వీఆర్ఎ పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఒక విఆర్వోనే ఇంత చేయగలిగినప్పుడు మరియు ఎమ్మార్వో సాయి అధికారులు ఇంకా ఎంత చేసి ఉంటారని ఎంత అవినీతి జరిగి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే గట్టు నెమలిపూర్ గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ ఆఫీస్ నల్లగొండ జిల్లా కలెక్టర్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బాలునాయాక్, సాయి, లోకేష్, కృష్ణయ్య, దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు



## హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ శంకుస్థాపన ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ.శ్రీనివాస్ గౌడ్

సమ సమాజంహయత్ నగర్.

హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ.శ్రీనివాస్ గౌడ్ గారు,ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు మరియు ఇతర నాయకులు,ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హాలో విద్యార్థిబిచలో నల్లగొండ.

సమ సమాజం దేవరకొండ ప్రతినిధి:

ఆగస్టు 10న నల్లగొండ జిల్లా కేంద్రంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే బహుజన విద్యార్థి గర్జనకు దేవరకొండ నుండి వందలాది మంది విద్యార్థులతో వెళ్లి సభను విజయవంతం చేయాలని దేవరకొండ లోని వివిధ కాలేజీ హాస్టల్లో మరియు వివిధ కాలేజీలను సందర్శించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా వాల్ పోస్టర్స్ను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ అసెంబ్లీ అధ్యక్షులు వింజమూరు శేఖర్ ప్రధాన కార్యదర్శి వింజమూరు అనిల్ ఉపాధ్యక్షులు బైరాపురం వెంకటేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరు కంటి మధు డి వి ఎఫ్ మండల అధ్యక్షులు ముక్కముడి మురళి తదితరులు పాల్గొన్నారు.



# యువత చదువుతో పాటు నైపుణ్య అభివృద్ధి పెంపొందించుకోవాలి

**సాహితీ: జిల్లా ఉపాధి కల్పనాధికారి**

**భువనగిరి సమ సమాజం:** తెలంగాణ రాష్ట్ర ఉపాధి మరియు శిక్షణ డైరెక్టరేట్, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ "సంకల్ప్" పథకం పై ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ వారు జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం ఒక రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివేర హెటల్ (పాత) లో నిర్వహించారు. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎర్ర శివరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ మాట్లాడుతూ యువతీ యువకులు చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె సూచించారు. మనదేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువతలో సాంకేతిక నైపుణ్యపరిజ్ఞానం కేవలం 12 శాతం మాత్రమే ఉందని ఆమె అన్నారు. చైనా దేశంలో యువత 21 శాతం సాంకేతిక పరిజ్ఞానం కల్గి ఉన్నారని ఆమె తెలిపారు. మరో అతిథిగా హాజరైన జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భారతి మాట్లాడుతూ పీ ఎం ఈ జీ పీ %ఢ% టీ ఈ డి పి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన పెంచుకొని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ శిబిరంలో రిసోర్స్ పర్సన్ జె ఎస్ ఎస్ డైరెక్టర్ ఖాజా మసీదుద్దీన్ మాట్లాడుతూ లైప్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ లపై అవగాహన కల్గించారు. మహాత్మా గాంధీ నేషనల్ ఫెలోషిప్ కమల్ దీప్, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సీనియర్ కన్సల్టెంట్ నాసిర్ సిద్ధిఖీ, సి ఎం ఖాదర్, కో- ఆర్డినేటర్ కోటేష్, బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ బండారు జయశ్రీ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, హరికృష్ణ, క్రిస్టోఫర్, లింగయ్య, పురుషోత్తం, సంధ్య, లక్ష్మి, టెక్నికల్, నాన్ టెక్నికల్, డిప్లమా, బిటెక్ విద్యార్థులు, మహిళలు, గృహిణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల మండల కమిటీ సమావేశం

**పాల్గొన్న రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బచ్చలకూర స్వామి**



**రాజేంద్ర నగర్ సమ సమాజం:** భవన నిర్మాణ కార్మికుల మండల కమిటీ సమావేశం బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కండిస్తూ ఈ రోజు, రేపు9,10, తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే మహా పడ్డావ్ కార్యక్రమాన్ని అన్ని కార్మిక సంఘాలు హాజరై జయప్రదం చేయాలని బి సి డబ్ల్యు రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బచ్చలకూర స్వామి మాట్లాడారు. అదేవిదంగా 44 కార్మిక చట్టాలు వుంటే వాటిని 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తుంది ఈ మోడీ ప్రభుత్వం. 1996 వలస కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. అలాగే ఈ నెల 17,18,19 తేదీలలో జరిగే రాష్ట్ర శిక్షణ తరగతులకు బి సి డబ్ల్యు కార్మికులు హాజరు కావాలని తెలియజేసారు. ఇన్సూరెన్స్ కార్డులకు లేబర్ కమిషనర్ ప్రవేశపెట్టిన బయో మెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని నిర్మాణ రంగం కార్మికులకు ఫింగర్ ప్రింట్ రావటం కష్టమని అన్నారు. మండలం లో బి సి డబ్ల్యు నూతన కమిటీ లను నిర్మాణం చేయాలని, మొదలగు ఇతర విషయాల గురించి ఈ సందర్బంగా అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు మండల కార్యదర్శి వెంకటయ్య తో పాటు నాయకులు జె. మన్యం, మొగులయ్య, పార్వతి, చెంద్రశేఖర్, గాలేన్న, సిధార్థ, రంగస్వామి, వెంకటేష్, రాజ్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థులు కనీస భాషా గణిత సామర్థ్యాలను మెళుకువలు నేర్చుకోవాలి

**అబ్జర్వర్ డైట్ లెక్చరర్ సోమయ్య**



**ధర్మసాగర్ ,సమ సమాజం:** విద్యార్థులు కనీస భాషా గణిత సామర్థ్యాలను మెళుకువలు నేర్చుకోవాలనీ అబ్జర్వర్ డైట్ లెక్చ రర్ సోమయ్య అన్నారు. ఈ శిక్షణ ఎల్ ఎన్ సెకండ్ స్పెల్ గణితం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ధర్మసాగర్ యందు పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి అబ్జర్వర్ గా డైట్ లెక్చరర్ సోమయ్య, డిస్ట్రిక్ట్ క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ విచ్చేసి గణితం లోని బోధన నైపుణ్యాలను పిల్లలకు అందించే వివిధ రకాల ట్రిక్స్ ను వారి అనుభవాలను ఉపాధ్యాయులకు అందించారు. పిల్లలందరూ కనీస భాషా గణిత సామర్థ్యాలను సాధించుటకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలియజేశారు .ఈ శిక్షణ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా ప్రోగ్రామ్ ఇన్చార్జ్ గా బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ ఆర్పీలు, సీఆర్పీలు, మండలం లోని ఉపాధ్యాయులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు



**యాదాద్రి,సమ సమాజం:** భువనగిరి మండలం ఎంపీపీ నరాల నిర్మల వెంకట స్వామి యాదవ్ గారి జన్మదిన సందర్భంగా ,బస్వాపూర్ గ్రామంలో వారి నివాసం లో ఎంపీపీ గారిని కలిసి కేక్ కట్ చేయించి శాలువ తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన భువనగిరి మండలంలోని గ్రామశాఖ అధ్యక్షులు ,,కూనూర్ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ చీమలకొండురు గ్రామశాఖ అధ్యక్షులు పల్లెర్ల జనంగిర్,అనాజ్ పూర్ గ్రామశాఖ అధ్యక్షులు బాత్క అశోక్, మరియు,తదితరులు పాల్గోన్నారు.

# డీ.ఎం.అండ్.హెచ్.ఓ కి వినతి పత్రం అందజేసిన ఎన్.హెచ్.ఎం.స్టేట్ జనరల్ సెక్రటరీ రామా రాజేష్ ఖన్నా



**వరంగల్ ,సమ సమాజం:** నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేయుచున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేయాలనీ వరంగల్ జిల్లా డీ.ఎం.అండ్.హెచ్.ఓ.డాక్టర్.కే.వెంకటరమణ వినతి పత్రం ఇచ్చినారు.. తేదీ 10-08-2023 కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా సందర్బంగా పర్మిషన్ ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గానరపు రమేష్ మాట్లడుతూ ధర్నా లో అన్ని క్యాడర్ల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎన్.హెచ్.ఎం.స్కీం అన్ని క్యాడర్ల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని మరియు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమము లో జిల్లా ఎన్.హెచ్.ఎం.జిల్లా ప్రెసిడెంట్ జన్ను కొర్నాల్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస బాబు , వైస్ ప్రెసిడెంట్ బండి రాజేష్ , హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరరీ శ్రీ బధ్రి వేణు , వంగ రాజేష్ పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకుంటాం

**వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి, కార్పొరేటర్ సిరంగి సునీల్**




**వరంగల్ ,సమ సమాజం:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ వరంగల్ 56 వ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనిలోని ముంపు ప్రాంత ప్రజలకు అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా ఇంటింటికి వెళ్లి బాధితులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ, వారికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవడమే కాకుండా అరూరి ఫౌండేషన్ ద్వారా తక్షణ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ ప్రెసిడెంట్ మణింద్రనాథ్, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలి

**సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**



**నాంపల్లి,సమ సమాజం:** గృహలక్ష్మి పథకం దరఖాస్తు సమయాన్ని పొడిగించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ...ఆన్లైన్లో కులం,ఆదాయం పొందడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చివరి రెండే రోజులు ఉన్న కారణంగా దరఖాస్తుదారులు ఇబ్బందుల గురవుతుఉన్నారని ఈనెల చివరి వరకు పొడిగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కురిపాటి శ్రీను, అబ్బనబోయిన వెంకటయ్య, పల్లేటి హరికృష్ణ, బిక్షమయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నేనుంటా :ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

**అడ్డగూడూర్ సమ సమాజం:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూర్ మండలం కోటమర్తి గ్రామానికి చెందిన మండల యూత్ ఉపాధ్యక్షుడు మండల లతీఫ్ గారు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ పట్టణంలోని ఉప్పల్ %జీ% ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ వెంటనే లతీఫ్ కు తక్షణ సాయం క్రింద ?50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.ఉఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ పంపించిన ?50 వేల రూపాయలను వారికి అందించిన BRS పార్టీ నాయకులు శ్రీరాముల అయోధ్య, విష్ణువర్ధన్, నరేష్, యాదగిరి, బయన్న, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# గద్దర్ కి నివాళులర్పించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ

**రాష్ట్ర దళిత విభాగం నాయకులు డప్పు రాజు**

**పటాన్చెరువు, సమ సమాజం:** ప్రజాయుద్ధనౌక కవి గాయకుడు గద్దర్ కి నివాళు లర్పించిన వివిధ ప్రజా సంఘాల నాయకులతో పాటు వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు డప్పు రాజు అయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఆయన బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు వర్గాలకు ప్రజలకు మేలు చేసే దిశగా ఎన్నో పోరాటాలు చేసి, పోరాటంతో ఎలా ముందుకు సాగాలో ఎలా జయించాలో తన మాట పాట ద్వారా కాళ్లకు గజ్జకట్టి ప్రజలను చైతన్యపరిచి ఉద్యమస్ఫూర్తి నింపి తన చివరి శ్వాసవరకు ప్రజల కోసమే ప్రజాఉద్యమాలకొసమే తన జీవితాన్ని అంకితం చేసారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమాలలో తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కోసం పొడుస్తున్న పొద్దు మీద అనే తన పాటతో యువకులను చైతన్య%శీ% చేసి తెలంగాణ రావడానికి ఎంతో కృషి చేసిన గద్దర్ జ్ఞాపకాలు ఈ తెలంగాణ ప్రభుత్వం గుర్తుండేలా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ కమిటీ హాల్ భవనాన్ని 150000 మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**యాదాద్రి,సమ సమాజం:** భువనగిరి మండలం నమాత్ పల్లిగ్రామ మైనార్టీ లకు



సంబంధించిన 150000/- కమ్యూనిటీ భవనాన్నిమంజూరు చేసినందుకు గ్రామానికి చెందిన మైనార్టీలు మరియు గ్రామ ముఖ్య నాయకులు ఈరోజు సుజలధాత ప్రియతమ నాయకుడు పైళ్ల శేఖర్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ పలువురు మైనార్టీలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అతీకం లక్ష్మీనారాయణ గౌడ్ గారులి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బూరి రమేష్ గౌడ్ ఎల్లంల బాల మల్లేష్ యాదవ్ కొండాపురం సుధాకర్ సురూపంగా వెంకటేష్ తెలుజూరి మల్లేష్, ఎస్.కె పందు,బబ్బూరి అశోక్ ఇబ్రహీం,సున్నుమియా,ఎస్ కే జానీ,సైదులు, ఇబ్రహీం, హుస్సేన్,ఎండి షరీఫ్ ,యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు చేస్తున్న దీక్షకు ఎమ్మార్పీఎస్ మద్దతు

**మహేశ్వరం ,సమ సమాజం:** బడంపేట్ సర్వే నెంబర్ 2 లో మాదిగలు



చేస్తున్నటువంటి దీక్షకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనుచరులను అడ్డం పెట్టుకొని బడంగ్పేట్ ప్రభుత్వ భూములు కొల్లగొడుతున్నారు ఇకనైనా మంత్రి స్పందించి బడంగ్పేట్ మాదిగలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం బడంగ్పేట్ లో మహిళలు రోడ్డు మీదనే వండుకొని తినడం జరుగుతా ఉంది మా మహిళలు ఆత్మగౌరవంతో ఆత్మ అభిమానంతో బతుకుతా ఉంటే మా బతుకులు రోడ్డు మీద వడ్డుకొనుతినే పరిస్థితి కనిపిస్తుంది పార్టీలు పక్కకు పెట్టి బాలాపూర్ మండల్ లో బడంగ్పేట్ మాదిగలకు మిగులు భూమి పంచి ఇకనైనా న్యాయం చేయాలని చెప్పి ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి చేస్తున్నాం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు పుట్టగల రాము చింతల చిన్న వంక ఉపేందర్ బడంగ్పేట్ అంబేద్కర్ విగ్రహం వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ బోర్ర రవి మాదిగ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి అధిక పన్నులు వసూళ్లపై (11, 12 - Aug- 2023 ) రెండు రోజుల శాంతియుత రిలే నిరాహార దీక్ష విజయవంతం చేయండి

**మహేశ్వరం,సమ సమాజం:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి మీర్ పేట్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటి పై అధికంగా పన్నులు వసూలు చేయడాన్ని ఖండిస్తూ రెండు రోజులు రీలే నిరాహార దీక్ష చేయబడతామని ఈ సందర్భంగా మంగళవారం నాడు మందమల్లమ్మ చౌరస్తా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మీర్పేట్ కార్పొరేటర్లు చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, మరియు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.




Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in